నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

మంగళవారం 07, అక్టోబర్ 2025 పేజీలు - 8



# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల్లో అక్రమార్కుల చేతివాటం

- మేళ్లచెరువులో చెక్కు నగదు జమకాకపోవడంతో పోలీసులను ఆశ్రయించిన బాధితుడు
- 8మంది నింధితులను అరెస్టు చేసిన మేళ్లచెరువు పోలీసులు
- నింధితుల నుంచి రూ. 34.58 లక్షల విలువల గల 51 చెక్కులు స్వాధీనం
- రూ. 7.30 లక్షల నగదు, ఆరు సెల్‌ఫోన్స్, ఆరు బ్యాంకు పాస్‌పుస్తకాలు స్వాధీనం
- కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహా





సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : అనారోగ్యానికి గురైన వారికి ప్రభుత్వం నుంచి వచ్చే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల్లో కొందరు అక్రమార్కులు అక్రమాలకు పాల్పడుతూ రూ.లక్షల్లో గోల్‌మాల్‌చేశారు. కేసుకు సబంధించిన వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ వివరాలు వెల్లడించారు. మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తికి పక్షవాతం రాగా బాధిత కుటుంబ సభ్యులు హుజూర్‌నగర్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అతనికి వచ్చిన నగదు చెక్కును అతనికి రాకుండా చేశారని బాధితుడు మేళ్లచెరువు పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తులు నేరేడుచర్ల మండలం సోమారం గ్రామానికి చెందిన పెండెం వెంకటేశ్వర్లు, అనంతగిరి మండలం పాలారం గ్రామానికి చెందిన బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సైదులు, బెల్లంకొండ పద్మ, మాదాసు వెంకటేశ్వర్లు, మట్టపల్లి సైదులు, హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పీఏ పులిందిండి ఓంకార్, చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం గ్రామానికి చెందిన గొట్టెముక్కుల వెంకటేశ్వర్లులు వేరే నకిలీ లబ్ధిదారుల అకౌంట్లలో చెక్కులు వేసుకుని మోసం చేస్తున్నారని గుర్తించామని తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నేరానికి పాల్పడ్డారని గుర్తించడం జరిగిందన్నారు. నింధితుల నుంచి రూ. 7.30 లక్షల నగదు, లబ్ధిదారులకు ఇవ్వని 44 చెక్కులు, ఆరు బ్యాంకు పాసుపుస్తకాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పనిచేసే ప్రైవేటు వ్యక్తులు వారి స్వలాభాం కోసం వ్యక్తుల పేర్లు మార్చి హుజూరనగర్ మాజీ ఎమ్మెల్యేకి తెలియకుండా అక్రమంగా వేరే వ్యక్తుల పేర్ల మీద చెక్కులు డ్రా చేసి ఈ నేరానికి పాల్పడ్డారన్నారు. ఈ కేసును త్వరితగతిన చేధించిన సూర్యాపేట డీఎస్పీ, కోదాడ రూరల్‌సీఐ, మేళ్లచెరువు ఎస్‌ఐలను ఎస్పీ అభినందించారు. ఇంకా ఎవరైనా మోసానికి గురైనట్లైతే జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమావేశంలో కోదాడ రూరల్‌సీఐ ప్రతాప్‌లింగం, ఎస్‌ఐ పరమేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్‌ను నిలదీసిన కేవిపిఎస్, పేరెంట్స్, విద్యార్థులు



నల్లగొండ, మేజర్‌న్యూస్ : ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన "బెస్ట్ అవైలబుల్ స్కీమ్" కింద గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం వలన వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆందోళనలో పాల్గొన్న కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేసి, విద్యార్థులను తిరిగి ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్పించాలి" అని డిమాండ్ చేశారు. ఆందోళన సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కారును అడ్డగించి, తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని వేడుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20,038 స్కూల్స్‌లో 23 వేలమంది ఎస్సీ విద్యార్థులు, 7 వేలమంది ఎస్టీ విద్యార్థులు బకాయిలు చెల్లించకపోవడంతో స్కూల్ యాజమాన్యం వారిని బయటకు పంపిందని

మిగతా 3లో

## స్థానిక ఎన్నికలపై... సర్వత్రు చర్చ....!

- పంచాయతీలో రాజకీయ సెగ
- పట్టు కోసం పావులు కదుపుతున్న నేతలు
- ఎన్నికల పై హైకోర్టు తీర్పు మాటేంటి....?
- ఎన్నికలు జరిగేనా... ఆగేనా....?
- హైకోర్టు తీర్పు కోసం ఎదురుచూపులు




ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసినా స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ సర్కార్ పచ్చజెండా ఊపడంతో ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడం ఏకకాలంలో జరిగిపోయాయి. కొందరు సుప్రీంకోర్టులో 42 శాతం బీసీ రిజర్వేషన్ పై కోర్టులో వేయగా సోమవారం కోర్టు ఆ కేసును కొట్టివేసింది. హైకోర్టులో తీర్పు రావాల్సి ఉన్నప్పటికీ సుప్రీంకోర్టులో కేసు వేయడం ఏమిటని దానిని సుప్రీంకోర్టు జడ్జి కొట్టివేశారు. ఈనెల 8వ తేదీన హైకోర్టులో తీర్పు వెళ్ళవడనుంది దీంతో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గందరగోళంలో ఉన్నారు. ఏదేమైనప్పటికీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో, దసరా పండుగ ముందే షెడ్యూల్ రావడంతో నల్గొండ జిల్లాలోని పలు గ్రామాలలో దసరా పండుగ నాడే... గ్రామంలో అభ్యర్థులు ఎంపీటీసీలు, జెడ్పిటిసిలుగా, సర్పంచులు, వార్డు మెంబర్లుగా పోటీ చేసే అభ్యర్థులు దావతులు షురూ చేశారు. గ్రామంలో ఎక్కడ చూసినా జాతిపిత మాత్మ గాంధీ జయంతి అయినా గ్రామాలలో ముక్క..... చుక్క ఏరులై పారింది. మండలంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లను ఎవరిని పెట్టాలనే దానిపై జోరుగా చర్చలు సాగాయి. జిల్లాలో స్థానిక సమరంతో పాటు పంచాయతీ ఎన్నికల్లో పట్టు సాధించేందుకు అభ్యర్థులు తమ ప్రణాళికలో నిమగ్నమయ్యారు. నల్గొండ జిల్లాలో 868 గ్రామ పంచాయతీలు ఉండగా 33 జెడ్పిటిసి స్థానాలు, 353 ఎంపీటీసీ స్థానాలు ఖరారయ్యాయి. ఇందుకుగాను 1957 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. మొత్తం ఓటర్లు 10, 73,506 మంది ఓటర్లు ఉన్నారు. ఇటీవల ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ లో భాగంగా రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో తామే కాబోయే ప్రజాప్రతినిధులమంటూ పలువురు నాయకులు తమ కార్యకర్తలతో చర్చలకు తెర లేపారు. ప్రధానంగా పంచాయతీలపై పట్టు సాధించేందుకు పలువురు నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తూ గెలిపి లక్ష్యంగా సమీకరణాల్లో నిమగ్నమయ్యారు. చిన్న పంచాయతీలో ఆరు నుంచి 8 ఉన్న వార్డులు నుంచి మొదలుకొని మేజర్ గ్రామపంచాయతీలు 10 నుండి15 వార్డుల వరకు తామంటే తామే గెలుస్తామంటూ అంతర్గత ప్రచారం చేసుకుంటున్నారు. నల్గొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు ఉండగా, 7482 వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉంది.

# బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటిసి ఎన్నికల దృష్ట్యా భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం చిట్యాలలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి మండల అధ్యక్షులు పీక వెంకన్న మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎన్నికలు పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలని నిర్లక్ష్యం చేసిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని, లబ్ధిదారులని కలవాలని మాట్లాడారు. నాయకులు అన్ని స్థానాల్లో పోటీ చేయాలని, తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి పున్న విష్ణు, ఆకుల వెంకన్న, వరికుప్పల నరసింహ, ఉయ్యాల లింగస్వామి, గడిగల కోటేష్, కోరబోయిన లింగస్వామి, పొలిమేర నరసింహ, అనిల్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని కారు ఢీకొనడంతో లేగ దూడ మృతి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : గుర్తుతెలియని కారు ఢీకొడంతో మండల కేంద్రానికి చెందిన చెరుకు రమేష్ లేగదూడ మృతి చెందింది. నాంపల్లి మండలం నుండి మర్రిగూడకు వస్తున్న రెండు కార్లు ఉదయం 6 గంటల సమయంలో వేగంగా నడుపుతూ ఓవర్ క్రాస్ చేయడంతో చెరుకు రమేష్ భాగ్యమ్మ వ్యవసాయ భూమి లోపలికి కారు ఓవర్ స్పీడ్‌తో దూసుకెళ్లింది. అక్కడే గేదె పాలు తాగుతున్న దూడను కారు బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే దూడ మృతి చెందింది. పొలం పనులు చేస్తున్న భాగ్యమ్మ వచ్చేలోపు కారు తప్పించుకు పారిపోయింది. మండల కేంద్రం డబుల్ రోడ్డు కావడం వాహనదారులు అడ్డు అదుపు లేకుండా అత్యంత వేగంగా నడుపుతూ తరతూ ప్రమాదాలు చేస్తున్నారు. మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా దట్టమైన చెట్లు పెరగడంతో వాహనాలు వచ్చేవి కనిపించకుండా రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్‌గా మారింది. ఆర్ అండ్ బి అధికారులు రోడ్లకు ఇరువైపులకు చెట్లు తొలగించకుండా మొద్దు నిద్రలో ఉంటూ కాలం గడుపుతున్న పరిస్థితి నెలకొంది. అతివేగం, రాష్ డ్రైవింగ్ చేసే పోకిరీలు వాహనదారులపై పోలీసులు నిఘా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అరెస్టు సరికాదు

చిట్యాల, మేజర్‌న్యూస్ : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని పోలీసులు హౌస్ అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తెలిపారు. చిట్యాల మండల కేంద్రంలో సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ట్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈరోజు హెచ్‌ఎండీఏ కార్యాలయం ముందు రైతులు జరిపే ధర్నాకు సిపిఎం మద్దతు ప్రకటించింది. ఈ ధర్నాకు వెళ్లకుండా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆయా మండలాల నాయకుల్ని, రాష్ట్ర కమిటీ సభ్యులను పోలీసులు నిర్బంధించి, అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ట్రిబుల్ ఆర్‌లో 47 వేల ఎకరాల భూమిని రైతులు కోల్పోతున్నారని, వారికి 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని, రెండవ, మూడవ అలైన్మెంట్ కాకుండా, ఒకటవ అలైన్మెంట్‌ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని, రైతులకు మార్కెట్ రేట్ ప్రకారంగా మూడింతల ధరతో నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో చింతపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, యాదగిరిగుట్ట తదితర మండలాల నుండి రైతులను బెదిరించి భూములు తీసుకోవాలనే ప్రభుత్వ యోజన సిపిఎం వ్యతిరేకిస్తుందని అన్నారు. రైతుల పట్ల పోలీసుల, ప్రభుత్వవైఖరిని ఖండిస్తున్నట్లు తెలిపారు.

# సిపిఎం నాయకుల అక్రమ అరెస్టుల పై ఖండన



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ట్రిబులార్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ ఎచ్ ఎం డి ఎ కార్యాలయం ముందు బాధిత రైతులతో కలసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించ తలపెట్టిన ధర్నాను భగ్నం చేసెందుకు పార్టీ నాయకులను అరెస్టు చేయడాని మోత్కూర్ మండల సిపిఎం పార్టీ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రిబులార్ రోడ్డు నిర్మాణం కోసం భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లో భూసేకరణలో చిన్న, సన్నకారు, పేద రైతులు వరి,పత్తి పండించే సారవంతమైన వేలఎకరాల భూములు కోల్పోతున్నారని, అలైన్ మెంట్ మార్చి రైతాంగం నష్టపోకుండా చూడాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అలైన్మెంట్ ను అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ వ్యతిరేకిస్తూ, మేము అధికారంలోకి వస్తే మార్చుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులకు మొండి చెయ్యి చూపడంతో నిర్వాసితుల సమస్య పరిష్కరించాలని రైతులతో పాటు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎచ్ఎండిఎ కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చారని, ముట్టడిని భగ్నం చేసెందుకు తమ నాయకులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. భూనిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## వెదిరే పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు వెదిరే విజేందర్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం అని వెదిరే పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు వెదిరే విజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన సూర రమణమ్మ ఆకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న ఆయన సూర రమణమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతినీ తెలిపారు.అనంతరం తమ వంతుగా రూ.10,000ల ఆర్థిక సహాయంను అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం పూలమ్మ ఫౌండేషన్ ధ్యేయమని, సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుంటామని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్న వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘూ రెడ్డి, వెదిరే విజేందర్ రెడ్డిల సేవా భావాన్ని గ్రామ ప్రజలు ప్రశంసించారు.

# గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని కలిసిన పాల్వాయి స్రవంతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : సూర్యాపేట శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డిని సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి హైదరాబాదులోనీ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు పరస్పరం పలకరించుకొని, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు. మాజీ మంత్రి స్రవంతికి తన అనుభవాలను పంచుకొని, భవిష్యత్ రాజకీయ పరిస్థితులపై సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాజీ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె వెంట పాల్వాయి వెంకట్ రెడ్డి, శ్రవణ్ శ్యామ్, రమేష్, రాజు తదితరులు ఉన్నారు.

# మిత్రుని కుటుంబానికి 70 వేల ఆర్థిక సహాయం అందచేత



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటి పరిధిలోని గోవిందాపురానికి చెందిన వీసం మధు గత 4 సంవత్సరాల క్రితం కోవిడ్‌తో మృతి చెందడం జరిగింది. 23 సంవత్సరాల తరువాత వివేకవర్ధిని జూనియర్ కళాశాల మొదటి బ్యాచ్‌కు చెందిన మిత్రులు రేటోజు ఉమాకాంత్ రూ.50 వేలు, బోనాల అజయ్‌రెడ్డి రూ.20 వేలు మొత్తం రూ.70 వేలు సోమవారం మధు సతీమణి వీసం సింధుకి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడైన మధు పిల్లల చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేశామని, భవిష్యత్తులో కూడా మధు కుటుంబానికి అండగా ఉంటామని వారు అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రామిశెట్టి శ్రీనివాస్, చిలకరాజు సతీష్, హసన్, సాయికుమార్, మస్తాన్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తాచాటాలి

గుండాల, మేజర్‌న్యూస్ : ఎంపిటిసి, జడ్‌పిటిసి, సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ పార్టీ కార్యకర్తలు,నాయకులను కోరారు. సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముఖ్య నాయకుల సలహాలు, సూచనలు తీసుకుని గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఆయా గ్రామ శాఖలు ముఖ్య నాయకుల సూచనల మేరకు జడ్‌పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌లుగా పోటీచేసే అభ్యర్థుల అభిప్రాయం సేకరించారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసిలు గడ్డమీద పండరి, మందడి కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, గిరికత్తుల శ్రీనివాస్, బడక మల్లయ్య, మద్దుల బాల్‌రెడ్డి, తాండ్ర శోభన్, పొన్నగాని మహేష్, తుమ్మ చిన్నపరెడ్డి, జంపాల కొమురయ్య, బొబ్బారి సుధాకర్, మచ్చ చెన్నారెడ్డి, వినోద్ పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు టికెట్ ఇవ్వాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్: తర్వలో జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తనకు టికెట్ ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాసుల ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ప్రజలకు అనేక సేవలు అందించానని,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశానని తెలిపారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాకు పార్టీ తరపున టికెట్ ఇచ్చి సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు.వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తచాటి ఘనవిజయం సాధిస్తానని అన్నారు.వారితో పాటు కాసుల మహేష్ గౌడ్,పంజాల ప్రవీన్ గౌడ్,పంజాల గణేష్ గౌడ్,పంజాల లాలయ్య గౌడ్,పాలకూర వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల కృషి చేయాలి

## – పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పిటీసి అభ్యర్థి పబ్బు అరుణ-రాజు గౌడ్ లతో పాటు మండలంలోని ఎంపిటీసి, సర్పంచ్ అభ్యర్థులను వార్డు సభ్యులను, గెలుపు కోరకు యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల కృషి చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక-రమేష్ గౌడ్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కలిసిన ట్రిపులార్ భూ నిర్వాసితులు

చౌటుప్పల్, మేజర్ న్యూస్: హైదరాబాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను ట్రిపులార్ భూ నిర్వాసితులు సోమవారం కలిశారు. ఎన్నికల వేళ ప్రియాంక గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి లను గెలిపిస్తే ట్రిపులార్ భూనిర్వసితుల అలైన్‌మేంట్ ను మార్పు చేస్తామని చెప్పి విజయం తర్వాత కనీసం కలువడానికి కూడా సమయం ఇవ్వడం లేదని ఆమేకు వివరించారు. గత మూడు సంవత్సరాల నుండి ఎమ్మేల్యేలను, ఏంపిలను, మంత్రులను కలిసి ధర్నలు చేసి



వినతి పత్రాలు సమర్పించినట్లు తెలపారు. రాష్ట్రమంతటట శాస్త్రీయంగా ట్రిపులార్ నుండి 28కి.మి బదులుగా 40కి.మిలకు ట్రిపులార్ అలైన్‌మేంట్ చేయమని పత్రం వ్రాయించాలని కోరారు. దీనిపై ఆమే సానుకూలంగా స్పందించినట్లు భూ నిర్వసకులు తెలిపారు. కార్యక్రమంలో జాల వెంకటేష్ యాదవ్, నాగవెల్లి దశరథ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా చుక్క యాదయ్య



చౌటుప్పల్, మేజర్ న్యూస్: పురపాలక పరిధి లక్కారం శ్రీవీరాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో నూతన కార్యవర్గ ఎన్నిక పూర్వ అధ్యక్షులు లందగిరి వెంకటేశం, బద్రి గాలయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి నూతన అధ్యక్షులుగా చుక్క యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా మన్నేం నర్సింహ కోశాధికారిగా ఎర్ర పెద్ద లింగస్వామి, ఉపాధ్యక్షులుగా పాశం శ్రీనివాసు వంగూరి సదానందంలను కమిటిలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు యాదయ్య మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మిక సమస్యలపై అనునిత్యం కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ సలహదారులు కానుగు బాలరాజు, గుండెబోయిన ఆంజనేయులు, మాజీ కోశాధికారి రేఖ మల్లయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి లందగిరి యాదయ్య, కానుగు జంగయ్య, సుంకయ్య, వంగూరి సత్తయ్య, దేశ ట్ల వెంకటేశం, అంబటి రాంబాబు తదితర నాయకులు పాల్గోన్నారు.

# రజక వృత్తి దారులను ప్రభుత్వం అదుకోవాలి

## – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండల పట్టణ పరిధి రజక వృత్తి దారులు సామజికంగా, ఆర్ధికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నందున, 90 శాతం పేదరికంలో మగ్గుతున్న రజక వృత్తిదారులను ప్రభుత్వం అదుకోవాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటి ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య పేర్కోన్నారు. మండల మున్సిపల్ రజక కమిటీల ఆధ్వర్యంలో స్థానిక జయశ్రీ వివాహ వేడుకల మందిరంలో నిర్వహించిన రజక మహ సభలో ఆయన మాట్లాడారు. మహసభకు రజక వృత్తి దారుల సంఘం ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య అధ్యక్షతన వహించారు. ఆశయ్య మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ మాదిరిగాప్రత్యేక రక్షణ చట్టం కల్పించారు. ఎబిసిడి వ ర్గీకరణ చేయాలి. రజక ఫేడరేషన్ పాలక వర్గం నియమించాలి. అని ప్రభుత్వాన్ని పలు సమస్యలతో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ, గౌరవ అధ్యక్షులు బాతరాజు యాదగిరి, కానుగు బాలరాజు, మలిగే నర్సింహ, బాలకృష్ణ, కేతరాజు అచ్చయ్య, యాదగిరి, బాతరాజు సత్యం, రావుల స్వామి, లింగస్వామి, జంగయ్య రజక సంఘ నాయకులు పాల్గోన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ప్రైవేట్ స్కూల్ యజమానులు కూడా పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఎటువంటి స్పందన రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థుల సమస్యలపై స్పందించి, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో చర్చించి విద్యార్థులను స్కూళ్లలో, హాస్టళ్ళలో చేర్చే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించగా, ఆయన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో మీటింగ్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ నాయకులు కార్తీక్, మామిడి జగన్, స్వామి, గాదె నర్సింహ, శోభన్, పేరు మల్ల సాహితి, అరుణ, రాజేశ్వరి, లక్ష్మి, సోమని, శ్యామ్, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సీవి ఆనంద్‌కి శుభాకాంక్షలు తెలపిన డాక్టర్ చినుకాని శివప్రసాద్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : నూతనంగా హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమింపబడిన సివి ఆనంద్‌ను తెలంగాణ సెక్రటేరియేట్‌లో తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకాని శివప్రసాద్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపారు. సహస్ర ఫౌండేషన్ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలపై వివరించారు. అనంతరం హోమియో వ్యాది నివారణ ఔషదాలు సీవి ఆనంద్‌కి అందించారు.

# దాతృత్వం చాటుతున్న ఈఎల్‌వి ఫౌండేషన్



చౌటుప్పల్, మేజర్ న్యూస్: మండల పరిధి కుంట్లగూడెంకి చెందిన చిల్లపల్లి రవి ఆనారోగ్యంతో భాదపడుతున్న విషయం తెలుసుకోని ఈఎల్‌వి ఫౌండేషన్ చైర్మన్‌కి తెలుపాడంతో స్పందించి సోమవారం ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం 50,000 రూ॥లను అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్ రాజు, గంజి సునీల్, కంచర్ల ప్రేమ్ దాస్, కోలను నరేష్, రాఘువేందర్ విక్రమ్, ప్రదీప్ యాదగిరి తదితులు పాల్గోన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత

## పాలకుర్తి శ్రీకాంత్



తుంగతుర్తి మేజర్ న్యూస్ : తుంగతుర్తి మండలం బండరామారం గ్రామంలో జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా కళాబృందం మండలంలోని అన్ని గ్రామాలలో ఆవాస ప్రాంతాలను పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత గంజాయి డ్రగ్స్ నిర్మూలనపై చైతన్యపరిచే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, గంట భిక్షపతి, గడ్డం ఉదయ్, డప్పు శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్టుప్పల్ జడ్పీటీసీ ఎంపిటిసి స్థానాలను వెల్మకన్నెకు కేటాయించాలి

## - బిఆర్ఎస్ జిల్లా నాయకులు రావుల ఐలయ్య

## - వెల్మకన్నె బిఆర్ఎస్ గ్రామ శాఖ ఏకగ్రీవ తీర్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల్ మండలం జడ్పీటీసీ ఎంపిటిసి స్థానాలను వెల్మకన్నె గ్రామానికి కేటాయించాలనీ బిఆర్ఎస్ జిల్లా నాయకులు రావుల ఐలయ్య మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఘటుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెల్మకన్నె గ్రామం బిఆర్ఎస్ పార్టీ నుంచి నుంచి పోటీ చేసి తమ సత్తా ఏమిటో నిరూపిస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరపున జడ్పీటీసీ, ఎంపీటీసీ టికెట్‌ల కోసం రోజు రోజుకి ఆశావహులు పెరుగుతున్నారని గుర్తుకు చేశారు. ఈ విషయంపై ఆశావహుల తరపున విజ్ఞప్తి చేయడానికి త్వరలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకరరెడ్డిని, జిల్లా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని, బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ లను కలిసి జడ్పీటీసీ, ఎంపిటిసి స్థానాలకు వెల్మకన్నె నుండి అభ్యర్థులను ఎంపిక చేయవలసిందిగా కోరుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భీమనపల్లి సత్తయ్య, వనం రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రుద్రగోని వెంకటేశం, ఉపాధ్యక్షుడు భీమనపల్లి రవిశంకర్, దెందే వెంకటేశం, ప్రధాన కార్యదర్శి భీమనపల్లి ప్రవీణ్, అచ్చయ్య, మాజీ ఉప సర్పంచ్ భీమనపల్లి సైదులు, టేకుమడ్ల నరసింహ, చలమల వినయ్ రెడ్డి, రాజు, యాదగిరి, సైదులు, వరుకుప్పల మహేష్, వెంకటేశం, మహేష్, మల్లేష్, నరసింహ, పెద్ద పాపయ, షేక్ లతీఫ్, సైదులు, గాలబ్ వల్లపు చంద్రయ్య, చిక్కుల సత్తయ్య, సుమను రాజు శ్రీను. ఆల్ పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో నిజాయితీపరులను ఎన్నుకోండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

చిట్యాల, మేజర్‌న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వచ్చే శక్తులతో సిపిఎం పనిచేస్తుంది అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నీతి, నిజాయితీగా పనిచేసే వాళ్ళను స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపరచాలని, డబ్బు, మద్యం ప్రలోభాలకు గురికాకుండా అవినీతికి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే యోచన ను సిపిఎం స్వాగతిస్తుందని అన్నారు .ప్రజాస్వామ్య హక్కులను, రాజ్యాంగ హక్కులను హరిస్తున్న బిజెపిని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించాలని కోరారు. బొబ్బిలి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, మండల నాయకులు పామును గుళ్ళ అచ్చాలు, ఐతరాజు నర్సింహా, కత్తుల లింగస్వామి, నెలికంటి నరసింహ, గుడిసె లక్ష్మీనారాయణ, మెట్టు నరసింహ, పంది నరేష్, కోనేటి రాములు, కల్లూరి కుమారస్వామి, ఐతరాజు యాదయ్య, జిట్ట స్వామి, ఉయ్యాల సత్తయ్య,నాతి వెంకట్రామయ్య, బూరుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గెలుపే మా లక్ష్యం ప్రజల మద్దతుతో బీజేపీ పతాకం ఎగరేయడం ఖాయం

## - బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య

## - స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం



మునుగోడు, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే మా లక్ష్యం, ప్రజల మద్దతుతో బీజేపీ పతాకం ఎగరేయడం ఖాయం అని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ధీమా వ్యక్తం చేశారు.సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షనల్ హాల్‌లో మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ శ్రేణులకు సూచించారు. గ్రామస్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీ బలాన్ని పెంపొందించడానికి అందరూ చురుకుగా ముందుకు రావాలన్నారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తదేనని ఆయన అన్నారు. అనంతరం కార్యకర్తలతో సమావేశమై రాబోయే ఎన్నికల వ్యూహంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల మండల ఎన్నికల కన్వీనర్ దర్శనం వేణు, బిజెపి ఓబీసీ మార్చ్ రాష్ట్ర కార్యదర్శి ముంగి ధనంజయ,రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి బొడి అశోక్ కుమార్ ,జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, జిల్లా నాయకులు వేదాంతం గోపీనాథ్, పులకరం సైదులు, బొబ్బిలి యాదయ్య,కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కర్నాటి లింగయ్య, మండల మండల ప్రధాన కార్యదర్శి పందుల యాదయ్య, మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, కొత్త శంకర్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి స్వామి ఓడిగా, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షురాలు ముచ్చపోతుల స్రవంతి, మండల నాయకులు పెరుమాళ్ళ రామ్ జెల్ల రవితేజ పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని పశువైద్యశాల డాక్టర్

## ఇబ్బందులు పడుతున్న పాడి రైతులు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : నిరంతరం సేవలు అందించాల్సిన పశు వైద్యశాల డాక్టర్ సకాలంలో విధులు నిర్వహించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆమనగల్లు పాడి రైతులు నార్ల అనంతయ్య, కొల మిన్నయ్య పేర్కొంటున్నారు. పశు వైద్యశాల డాక్టర్ ఎప్పుడు విధులకు వస్తారో ఎప్పుడు వెలతారో తెలియని పరిస్థితి గ్రామంలో నెలకొన్నదని ఆరోపిస్తున్నారు. పశు వైద్యశాల ఎప్పుడూ మూసే ఉంటుందని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పశువులకు సక్రమంగా మందులు ఇస్తున్నప్పటికీ... డాక్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలో బర్రెలు గొర్రెలకు నట్టలు మందులు వేయక మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బర్రెలకు గొర్రెలకు మందులు ఇచ్చినట్లు రికార్డులో మందులు ఇచ్చినట్లు రికార్డులో రాసుకొని పోతున్నారని పేర్కొంటున్నారు. ప్రతిరోజు డాక్టర్ కోసం వేచిచూడాల్సిన పరిస్థితి దుస్థితి ఏర్పడిందని తెలిపారు. పాడి రైతుల సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయ పరిస్థితిలో ఉన్నామని ఆరోపిస్తున్నారు. వైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్, స్వీపర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్‌ను కేటాయించాలని కోరుతున్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా బాక్సింగ్ సెలక్షన్స్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఎస్‌జిఎఫ్ నల్గొండ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బాక్సింగ్ సెలక్షన్స్‌ను స్థానిక మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపులో బాక్సింగ్ కోచింగ్ సెంటర్ నందు 14,17 సంవత్సరాల బాలబాలికల సెలక్షన్‌ను స్థానిక ఎంఈఓ బాలునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వివిధ జిల్లా నుంచి వచ్చినటువంటి క్రీడాకారులు తమ ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని కోరారు. చిన్న తనం నుండే బాక్సింగ్‌ను ఎంపిక చేసుకొని ప్రదర్శించడం అనేది ఉత్తమ లక్షణంగా భావిస్తున్నాను. గెలుపు ఓటములు సహజం బాధపడకుండా మళ్లీ, మళ్లీ ప్రయత్నించాలని కోరారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి దగ్గుపాటి విమల మాట్లాడుతూ ఎస్‌జిఎఫ్ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా బాక్సింగ్ సెలక్షన్‌ను మిర్యాలగూడ బాక్సింగ్ కోచ్ రవీందర్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు 14, 17 సంవత్సరాల బాలబాలికలను వెయిట్ విభాగాల వారీగా సెలక్షన్స్ చేసి ఈనెల 10 నుండి జరిగే ఎస్ జి ఎఫ్ స్టేట్ బాక్సింగ్ కాంపిటీషన్లో పాల్గొనడానికి ఈరోజు ఎంపికలు చేయడం జరుగుతుందనీ, హాజరైన క్రీడాకారులందరూ ఉత్తమ ప్రదర్శన ద్వారా స్టేట్‌కు ఎంపిక కావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ శోభారాణి, సీనియర్ ఉపాధ్యాయులు నామిరెడ్డి శ్రీనివాసరెడ్డి పంగా సైదులు బాల్తి వెంకటరత్నం శమీమ్ అక్తర్, నాగలక్ష్మి,రవీందర్, సురేందర్ రెడ్డి సావిత్రి, జనార్దన్ రెడ్డి, అశ్రఫ్ అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కందికొండ శీనుకు పరామర్శ



కోదాడ, మేజర్‌న్యూస్ : ఇటీవల విది నిర్వహణకు వెళ్ళుచుండగా రోడ్డు యక్సిడెంట్‌లో ప్రమాదాన్నికి గురై చికిత్స పొందుచున్న అనంతగిరి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కందికొండ శ్రీనివాస్ నుమున్నూరుకాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ సోమవారం పరామర్శించారు. ఆయన వెంట జె వి ర్, గాలి శ్రీనివాస్, కొత్త లక్ష్మణ్ పటేల్, శనగల జగన్, శెట్టి భాస్కర్, తోట శ్రీనివాస్ కాంగ్రెస్ జిల్లా నాయకులు, కంబాల నరేష్, పింద్రాతి హన్మంతరావు భద్రంరాజు పిచ్చయ్య, భద్రంరాజు రవీందర్ అడ్వకేట్, నలాని రామారావు, పొనుగోటి సైదులు పోతురాజు శ్రీనివాస్ పాల్గొని త్వరగా కోలుకోవాలి అని వారు ఆకాంక్షించినారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కర్నాటి వెంకటేష్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలం కైతాపురం గ్రామానికి చెందిన ముద్దం కృష్ణయ్య అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న గట్టుప్పల్ మాజీ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం సోమవారం మాలిగా లింగస్వామి ద్వారా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఈ సందర్భంగా కర్నాటి వెంకటేష్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు తమ వంతు అండగా ఉంటారని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని కోరారు.

### బీసీల 42% రిజర్వేషన్లను

## రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తున్న సుప్రీంకోర్టు

### తీర్పును స్వాగతిస్తున్న జిల్లా సబ్బండ బిసి కుల సంఘాల సమావేశం పాల్గొన్న పోత్నక్ ప్రమోద్ కుమార్



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలో హౌసింగ్ బోర్డ్ కమ్యూనిటీ హాల్‌లో సబ్బండ బీసీ కులాల రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఎంత జనాభా ఉందో అంత రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్ గాంధీ ఆదేశం మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి నేతృత్వంలో రాష్ట్రంలో నిర్వహించిన చట్టబద్ధతగా కుల గణన చేసి కుల గణాన ప్రకారం 56% ఉన్న బీసీలకు 42% రాజ్యాంగపరంగా విద్యా ఉద్యోగ రాజకీయలలో రిజర్వేషన్లను కల్పించాలని చిత్తశుద్ధితో చేస్తున్న కృషిని యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ కుల సంఘాల మందరం అభినందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ 42 శాతం రిజర్వేషన్లను ఈనెల 8వ తేదీన జరిగే హైకోర్టులో తుది తీర్పులో కూడా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఫలితం దక్కాలని ఆకాంక్షిస్తూ బీసీల నోటి బుక్కను అడ్డుకోవద్దని అందరూ సహకరించాలని బిఆర్ఎస్ బిజెపి పార్టీలను వివిధ ఉన్నత వర్గాల ప్రజలను కోరుకుంటూ 42 శాతం రిజర్వేషన్లు జరిగే విధంగా అమలు అయ్యే విధంగా స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాటూరి బాలేశ్వర్, దాసరపు నరసింహా, శాలివాహన సంఘం కోడిమాముల కృష్ణ, చిన్నగారి బలరాం, విశ్వబ్రాహ్మణ నాయకులు దేవరకొండ నరసింహ చారి, పద్మశాలి సంఘం శ్యామల రవీందర్, నరేష్, వడిచర్ల కృష్ణ యాదవ్, యాదగిరి యాదవ్, ఒర్రె నరసింహ యాదవ్, రజక సంఘం నాయకులు సిరికొండ శివకుమార్, ముదికొండ వెంకటేష్, గౌడ సంఘం నుండి ఆర్జీపురం ఆంజనేయులు గౌడ్, నరేష్ గౌడ్, వడ్డెర సంఘం నుండి దేవరంగుల కవిత, వడ్డరి యాదగిరి, వంజరి కుల సంఘం నుండి సాల్వేరు ఉపేందర్, కాలియా నాగరాజ్, హౌసింగ్ బోర్డ్ సీనియర్ సిటిజన్ నాయకులు పాలడుగు శేఖర్, మెత్తింటి భాస్కర్, జిట్ట యాదిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

### – కలెక్టర్ హనుమంతరావు

రాజపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని రేణికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏ దశలలో పనులు పూర్తి కావచ్చాయని పరిశీలించారు. లబ్ధిదారులు అందరూ వేగంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### – చల్లూరు పల్లె దావాఖాన ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు



రాజపేట, మేజర్‌న్యూస్ : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మండలంలోని చల్లూరు గ్రామంలో పల్లె దావాఖానను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి, సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యారని అడిగి తెలుసుకున్నారు. పల్లె దవాఖానకి వైద్యం కోసం వచ్చిన వృద్ధులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఆసుపత్రిపరిసరాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.పల్లె దవాఖాన చుట్టూ పిచ్చి మొక్కలు బాగా పెరిగి ఉండటంతో వెంటనే చెట్లను తొలగించి శుభ్రంగా చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తులు అవగాహన ప్రకారం ఉంటాయని, సిపిఐ పార్టీ ఎల్లప్పుడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక త్యాగాలు చేసిందని, పదవులు కూడా త్యాగం చేసిందని, ప్రజలందరూ గమనించి సిపిఐ పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీలుగా, సర్పంచ్, వార్డ్ నెంబరులుగా గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి కోరారు. సోమవారం సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, రచ్చ యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరసింహ, సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సహాయ కార్యదర్శి కళ్ళెం రామచంద్రం,సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, వీరమల్ల ముత్తయ్య, భగవంత గంగాపురం వెంకటయ్య, గాలయ్య, ఊట్కూరి కృష్ణ, కళ్ళెం జగన్నాథం, శివరాత్రి సమ్మయ్య, పెండం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చి పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక

అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలోని పాస్టర్ దేవ సహాయం చర్చిలో యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ యూనియన్ ఆధ్వర్యంలో చర్చి పాస్టర్ల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ చర్చి పాస్టర్ల అధ్యక్షుడిగా దేవ సహాయం, గౌరవ సలహాదారులుగా పాస్టర్ మందుల బాబురావు, గౌరవ అధ్యక్షులు జాషువా, ఉపాధ్యక్షులుగా డానియల్, మోషే, ప్రధాన కార్యదర్శిగా నతానియల్, సహాయ కార్యదర్శిగా కోర్నేలి, కోశాధికారి జాకుబ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జోసఫ్, మార్క్, సలహాదారులుగా బాబురావు, అబ్రహం, సభ్యులు సుధీర్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయం

### 6 గ్యారంటీలపై కాంగ్రెస్‌ను నిలదీద్దాం

### భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయమని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండలకేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావే శానికి ఆయన ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని,అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు.అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి కావచ్చిన ఒక్క హామీ కూడా సక్రమంగా నెరవేర్చ లేదని మండిపడ్డారు. చేతకాని కాంగ్రెస్ పాలనలో ప్రజా సమస్యలు పట్టించుకోక పోగా సంక్షేమమంతో పాటు పాలన కూడా కుంటుపడిందని అన్నారు.రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందుల ఎదుర్కొటున్న పట్టించుకునే నాధుడే లేదని అన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కొత్త డ్రామాను అడిందని తప్పకుండా బీసీలకు 42శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీఆర్ఎస్‌దే ఘన విజయమని,ఓటు కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను 6 గ్యారంటీలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ ఏదైన అభ్యర్థి ఎవరైన బీఆర్ఎస్ గెలుపే ప్రధాన లక్ష్యంగా అందరం కలిసికట్టుగా కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకశ్వర్ రెడ్డి,ఎలిమినేటి సందీప్ రెడ్డి,రామకృష్ణారెడ్డి,మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, బొక్క జైపాల్ రెడ్డి,ఆకుల ప్రశాకర్,గాదే నరేందర్ రెడ్డి, చెంగిల కిషన్‌రావు, మల్లగారి శ్రీనివాస్,మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు, చింతల సుదర్శన్ రెడ్డి, కొంతం లింగయ్య గౌడ్, పిట్టల అశోక్, దేవరుప్పల పృధ్వీ, అమృతం శివకుమార్, గోలి సంతోష్ రెడ్డి, జక్కి నగేష్,వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలి

### జిల్లా సహాయ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ వీరారెడ్డి

మోత్కూరు, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఎన్నికల సహాయ అధికారి వీరారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన నియమావళిని వివరించారు. ఎన్నికల్లో తప్పుల తడకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికలలో ఏ పార్టీకి అనుకూలంగా ఉండకూడదని ఎన్నికలు సక్రమంగా నిర్వహించడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల ఎన్నికల అధికారి,ఎంపీడీవో బాలాజీ, తహశీల్దార్ పి.జ్యోతి, ఎంపీఓ జనార్దన్ రెడ్డి, జెడ్పిటిసి, ఎంపీటీసీ ఆర్వోలు సురేష్, గోపాల్ రెడ్డి, మాస్టర్ ట్రేట్కనర్లు గంధం శ్రీనివాసరావు, పి.సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమాన పనికి సమాన వేతనం

## – కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల డిమాండ్
## – ఆలేరు తహసీల్దార్‌కు ఐఎఫ్‌టీయూ బృందం విజ్ఞాపన పత్రం సమర్పణ



ఆలేరు, మేజర్‌న్యూస్ : కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి “సమాన పనికి సమాన వేతనం” చెల్లించాలని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఐఎఫ్‌టీయూ) బృందం ఆలేరు తహసీల్దార్ ఆంజనేయులుకు సోమవారం విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీమ్ వర్కర్లను శాశ్వత ఉద్యోగులుగా చేయాలని, కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ జీఓలను తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ అంశంపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించాయని, దాంతో 1.20 కోట్లకు పైగా కార్మికులు సామాజిక, ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగాలలో కార్మికులు రోజుకు 12 గంటలపాటు కష్టపడుతున్నప్పటికీ,సరైన గుర్తింపు, వేతనం లభించడం లేదని విమర్శించారు. రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంప్లాయిమెంట్ షెడ్యూల్డ్ జీఓలు విడుదల చేయడంలో విఫలమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్, జిల్లా నాయకులు కల్లెపు చంద్రయ్య, పంజాల మురళి, బూషే శ్రీశైలం పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్ల పాత్ర కీలకం

## జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి



ఆలేరు, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా పంచాయతీ అధికారి మరియు డిప్యూటీ సీఈఓ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.సోమవారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన జడ్పీటీసీ/ఎంపీటీసీ ప్రిసైడింగ్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “పోలింగ్ రోజు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, చేపట్టాల్సిన విధులపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో ఇచ్చే ప్రతి అంశాన్ని శ్రద్ధగా నేర్చుకోవాలి అని సూచించారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ఇవ్వబడే ఫారాలు, నివేదికలు మొదలైన వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి ప్రతీ విషయంలో మరింత జాగ్రత్త అవసరమని తెలిపారు. అలాగే మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ రోజు సరిచూసుకోవడంలో నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆంజనేయులు, జడ్పీటీసీ ఆర్వో, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి సత్య ఆంజనేయ ప్రసాద్, ఎన్నికల శిక్షణ అధికారులు దూడల వెంకటేష్, ఎం.తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఆర్వోలు కరుణాకర్ రెడ్డి, విజయ్, శ్రీనివాస్, మండలంలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు సాయిబాబా దేవాలయ 25వ వార్షికోత్సవం




ఆలేరు, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శిర్డీ సాయిబాబా దేవాలయంలో 25వ వార్షికోత్సవ వేడుకలు నేడు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనాలు, అన్నదానం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడానికి దేవాలయ ట్రస్ట్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ట్రస్ట్ చైర్మన్ బొట్ల పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్ తెలిపారు. ఈ మహోత్సవానికి భక్తులు కుటుంబ సమేతంగా హాజరై సాయిబాబా ఆశీర్వాదం పొందవలసిందిగా కోరారు. దేవాలయ ప్రాంగణం పూలతో అలంకరించబడగా, భక్తుల రాకపోకలకు సౌకర్యాలు కల్పించారు.

# ముఖ్యమంత్రికి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ : హైదరాబాదులోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో దసరా సందర్భంగా సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వర్ణగిరిలో అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఊరేగింపు



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు అర్చకులు స్వామివారికి పట్టు పితాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో అర్చకులు వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల మధ్య స్వామివారి కల్యాణం నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించి ఆనంద పరవశులైనారు అనంతరం స్వామివారిని అశ్వ వాహనంలో కొలువు దీర్చి ఆలయ తిరుమాడ వీధులలో భక్తులు గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళధనుల మధ్య ఘనంగా ఊరేగించారు ప్రతిరోజు స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో నిర్వహించే స్వామివారి అన్న ప్రసాద వితరణలో సుమారు 300 మందికి పైగా భక్తులు పాల్గొని నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు సోమవారం కూడా స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

# శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో, ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు. స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

# నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం దేవస్థానం పెన్షనర్ సంఘ కార్యాలయం నందు నూతనముగా ఎన్నుకొనబడిన పెన్షనర్ సంఘ కార్యవర్గ సభ్యులను సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ కుంతిపురం శేషాచార్యులు వీరిచే కార్యవర్గ సభ్యులను ప్రమాణ స్వీకారము చేయించినారు. ఈ కార్యక్రమమునకు అధ్యక్షులు ఊడపు నరసింహారావు అధ్యక్షతన కలకుంట్ల బాల నర్సయ్యని కార్యనిర్వాహక అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా గంగసాని హనుమంతరావు, కోల ఆంజనేయులు, చింతపట్ల రంగాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా కొక్కొండ యాదగిరి, సహాయ కార్యదర్శులుగా బలరాంసింగ్ యాదవ్, గంగసాని రామారావు, కోశాధికారిగా వంటేరు బాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఏ.మొగులయ్య, ఏ.సత్తయ్య, గుంటి యాదగిరి, టి.జయమ్మ, గౌటి సత్యనారాయణ, కె.మల్లారెడ్డి, బి.స్వామి, జి. ఆంజనేయులు, ఏ.వెంకటలక్ష్మి, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేసి ఉన్నారు. సోమవారం ప్రమాణస్వీకారానికి గౌరవ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కుంతీపురం శేష చార్యులు ఈ సమావేశమునకు విచ్చేసి కార్యక్రమము దిగ్విజయం చేసినందుకు, వీరికి ఈ సమావేశమునకు విచ్చేసిన గౌరవ సంఘ సభ్యులకు అందరికీ ధన్యవాదములు తెలిపినారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా పరిషత్ సీఈవో తనిఖీ



రామన్నపేట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ ఎన్.సుధారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు వైద్యుల, సిబ్బందిల హాజరు పట్టికలను పరిశీలించి, సకాలంలో రోగులకు అందుబాటులో ఉండని వైద్యుల పట్ల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆస్పత్రికి సమయానికి రాని వైద్యుల గూర్చి సీ.ఈ.ఓ ఆరా తీశారు.